

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 17 ఫిబ్రవరి 2025 9 పేజీలు


# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్..!



- గణనీయంగా తగ్గిన చికెన్ అమ్మకాలు
- పడిపోతున్న చికెన్ ధరలు
- ఆందోళనలో పౌల్ట్రీ రంగం






సూర్య జగిత్యాల

పక్క రాష్ట్రంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో జిల్లాలో చికెన్ అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయి. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చికెన్ సెంటర్లు వెలవేళ పోతూ కనిపించాయి. ఈ క్రమంలో మాంసం ప్రియులు మటన్ కొనుగోలుకు ఆసక్తి కనబరిచారు. ఇదే అదనుగా భావించిన మటన్ వ్యాపారులు అమాంతం ధరలు పెంచి విక్రయించారు. గతంలో కిలో మటన్ ధర రూ 700 ఉండగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో రూ 900 నుండి 1000 వరకు విక్రయించినట్టు తెలుస్తుంది. నిత్యం 10 క్వింటాళ్ళ చికెన్ అమ్మే వ్యాపారులు కేవలం ఒక క్వింటాల్ చికెన్ మాత్రమే అమ్మకాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలసరి అమ్మకాల్లో 10 శాతానికి పడిపోవడంతో చికెన్ సెంటర్ల నిర్వహణ భారంగా మారిందని చికెన్ సెంటర్ల యజమానులు వాపోతున్నారు. 2లో..

### టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి
# కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదు

- టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఒక్కనాడైనా పోరాటాలు చేశారా?
- 317 జీవోకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే
- నిరుద్యోగుల పక్షాల ఉద్యమించింది బీజేపీయే
- కమీషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్‌తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు (మిగతా 2లో)

### హామ్‌లో రహదారుల పనులు
# త్వరితగతిన పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆర్ అండ్ బీ రోడ్ల పరిశీలన
- మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి



సూర్య రాజన్న సిరిసిల్ల

హైబ్రిడ్ అన్యూటి మోడల్ హామ్ కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మద్దిమల్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. అలాగే ఎల్లారెడ్డిపేట (మిగతా 2లో)

### కుటుంబ కలహాలతో
# పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య



- ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు
- భర్త వేధింపులే కారణమని ఆరోపణ

సూర్య పెగడపల్లి

భర్త వేధింపులు.. కుటుంబ కలహాలతో తన (మిగతా 2లో)



# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్....!



సూర్య జగిత్యాల

జగిత్యాల పట్టణంలో సుమారు 70 వరకు చికెన్ సెంటర్లు ఉండగా ఇందులో 20 చికెన్ సెంటర్లలో ఎక్కువగా చికెన్ కొనుగోలు చేస్తుంటారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో చికెన్ విక్రయాలు గణనీయంగా తగ్గిపోయి పౌల్ట్రీ రంగం కుదేలయ్యే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మంచి రోజులు కొనసాగి వివాహాది శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని జరుగుతున్న ప్రచారంతో చికెన్ కొనుగోలు చేయాలంటేనే అటు శుభకార్యాలు జరుపుకునే వారు, ఇటు గృహ యజమానులు జంకుతు న్నారు. ఈ క్రమంలో జిల్లాలో చికెన్ ధరలు భారీగా పడిపోతున్నాయి. నిన్న మొన్నటి వరకు కిలో చికెన్ రూ 200 వరకు ఉండగా ప్రస్తుతం రూ 140 కి పడిపోయింది. సుమారు 20 సంవత్సరాల క్రితం కూడా బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలి చికెన్ విక్రయాలు భారీగా పడిపోయాయి. చివరికి కోళ్లకు దానా డబ్బులు కూడా వృధా అనుకున్న అప్పటి యజమానులు కిలో చికెన్ రూ 10 కి విక్రయించగా మరి కొందరు ఉచితంగా కోళ్లను పంపిణీ చేసి కోళ్ల ఫామ్ లను ఖాళీ చేశారు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే చికెన్ ధర రెండంకెలకు పడిపోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## చికెన్ అమ్మకాలు పూర్తిగా పడిపోయాయి

**- ఎస్ కే యూసుఫ్, చికెన్ సెంటర్ యజమాని, జగిత్యాల**



కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రభలుతుందన్న ప్రచారంతో చికెన్ అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. ఆదివారం సుమారు 10 క్వింటాళ్ళ వరకు చికెన్ విక్రయాలు జరిగేవి. ప్రస్తుతం ఆదివారం వంటి సెలవు దినాల్లోనే ఒక క్వింటాల్ చికెన్ అమ్మడం గగనమవుతుంది. బర్డ్ ఫ్లూ రాష్ట్రంలోకి ప్రవేశిం చక ముందే పరిస్థితి ఇలా ఉంటే పౌల్ట్రీ రంగంపై ఆదారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉంది.

# టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదు

(మొదటి పేజి తరువాయి)

వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదే..."అని స్పష్టం చేశారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్స్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించింది. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు. నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్యం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీ సొంతం అని అన్నారు.నిరుద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర బీజేపీదే. వరంగల్, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో పోరా టాలు చేసినం. నల్లగొండ, సిద్దిపేటలో నిరుద్యోగుల పక్షాన పోరాడితే అనేక మంది కాళ్లు చేతులు విరగ్గొట్టారు. లాఠీ దెబ్బలు తిన్నారు. గ్రూప్ 1 ఉద్యోగుల పక్షాన కేంద్ర మంత్రిగా ఉంటూ మద్దతు తెలిపి పోరాటం చేసిన. బీఆర్ఎస్ నేతలు ఆనాడు గ్రూప్ 1 నిరుద్యోగుల మధ్యకు చేరి విధ్వంసం సృష్టించాలని చూశారు. తద్వారా గ్రూప్ 1 అభ్యర్థుల భవిష్యత్ ను నాశనం చేయాలని చూశారు. అందుకే ఆనాడు వాళ్ల కుట్రను తిప్పికొట్టిన. మరి ఏనాడైనా కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు తమ స్వార్ధం కోసం తప్ప నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేసిన చరిత్ర లేదు. కమీషన్ల కోసం పనిచేశారు. ఈరోజు కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమీషన్ అడుగుతున్నారు. కమీషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారు టీచర్ల కోసం నిరంతరం కొట్లాడింది మనమే. ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయి. 317 జీవో కోసం కొట్లాడింది బీజేపీ. నేను 317 జీవోను సవరించాలని కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుంటే... నా ఆఫీస్ గేట్లను గ్యాస్ కట్టర్లతో పోలీసులు కత్తిరించి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. నా ఆఫీస్ ను జేసీబీతో కూల్చాలని నాటి సీపీకి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అయినా మేం భయపడకుండా పోరాడినం. ఇప్పుడున్న టీచర్ల సంఘాలేవీ ముందుకు రాలేదు. ఒక్క తపస్ తప్ప. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచిన చరిత్ర బీజేపీదే. ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులెన్నడైనా ఒక్క పోరాటమైనా చేశారా? కుల గుణన పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ, ముస్లింలను బీసీల్లో కలుపుతుంటే పోరాడుతున్నది కూడా బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నానని అన్నారు.

## మృతుడి కుటుంబానికి 51వేలు అందజేత.

**- గతంలోని వైద్య ఖర్చులకోసం 50వేలు అందజేత..**

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుడ్డెల శ్రీనివాస్ కుటుంబాన్నీ అతని మిత్రబృందం మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి,వారి అసోసియేషన్ తరపున 51వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.అంతకుముందు అతని వైద్యఖర్చుల నిమిత్తం 50వేలు అందజేసినట్లు పేర్కొన్నారు.స్నేహితుని కుటుంబానికి ఒక్క లక్ష ఒక్క వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మిలీనియం ప్రెసిడెంట్ తిప్పారపు సురేష్ , జనరల్ సెక్రటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరుపాటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ అప్పాల రమేష్ ఇంకా సభ్యులు పరకాల రమేష్ , దుడ్డెల రాజు , కోరండ్ల సంపత్ రెడ్డి , బండారి రవికుమార్, కొత్తపల్లి సునీల్ , నూకల వెంకన్న,బాషబత్తిని శ్రీనివాస్ , కట్టుకోజ్వల ప్రశాంత్ చారీ , గోపగోని గంగాధర్ మరియు రజకసంఘం అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య గొల్లపల్లి

గొల్లపల్లి పూర్వవిద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల లో 30 ఏళ్ల క్రితం 1994-95 లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గొల్లపల్లి లోని ఓ పంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తుకు చేసుకున్నారు. ఏ యే వృత్తులలో స్థిరపడ్డారు. తమ జీవితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై పంచుకున్నారు. సమ్మేళనానికి హాజరైన గురువులు జితేందర్ రావు, సురేందర్ రెడ్డి, శ్రీహరి, లక్ష్మికాంతం, ఎం డి ఖధీర్ పాధాలకు నమస్కరించి. పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సంపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు.



## హమ్‌లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

**-మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతిస్థిమితం లేని మహిళ ఉండగా, కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు. ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు. వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్లకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండేపల్లి లోని వృద్ధాశ్రమానికి తరలించారు.

## కుటుంబ కలహాలతో పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన పెగడపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతికి జగిత్యాల పట్టణానికి చెందిన హారికతో గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి సంతానం కుమారుడు కృష్ణంత్(10) కూతురు మాయంత లక్ష్మి(8) ఉన్నారు . తిరుపతి హారిక దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది రోజుల నుంచి భర్త తిరుపతి వేరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ, భార్యను వేధింపులు గురి చేసేవాడని భర్త వేధింపులు తాళలేక గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో హారిక పురుగుల మందు తాగి తన ఇద్దరు పిల్లలకు తాగించింది అని తెలిపారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ హారిక శుక్రవారం మృతి చెందగా, ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ ఇద్దరు పిల్లలు మృతి చెందారు. మృతురాలి అన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు.

**మృతుల కుటుంబాలకు విప్ పరామర్శ**

మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక ఇటీవల ఆత్మహత్య చేసుకొని శుక్రవారం మృతి చెందగా వారి పిల్లలు కృష్ణంత్,లక్ష్మీ లు హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రోజున మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృష్ణంత్,లక్ష్మీ పార్థివ దేహాలకు నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గ్రామపంచాయతీ సిబ్బందిని కాటేసిన శునకం

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ సిబ్బంది బెజ్జాల పోచం పై కుక్క దాడి చేసింది. శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్తుండగా ఒక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. కుక్కల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## బైక్ నుంచి పడి వ్యక్తి మృతి

సూర్య ధర్మారం

ధర్మారం మండల కేంద్రానికి చెందిన నారా మైపాల్ (32)శనివారం నాడు మండల కేంద్రంలో శుభాకార్యానికి బైక్ పై వెళ్తూ ధర్మారం శివారులోని క్రీడా ప్రాంగణం వద్ద అదుపు తప్పి కింద పడగా అతని తల వెనుక వైపు ఎడమ పక్క ఎముకల వద్ద తీవ్ర రక్త గాయం కాగా అతనిని ఆసుపత్రికి తరలించారు .చికిత్స పొందుతూ రాత్రి మరణించినట్లు మృతుని తమ్ముడు నారా జైపాల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 17 ఫిబ్రవరి 2025



## బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి

### - ప్రభుత్వానికి బీసీ సాధికారిత సంఘం విజ్ఞప్తి



**సూర్య వేములవాడ**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా లేదని, తప్పుల తడకగా మారడంతో బీసీలకు అన్యాయం జరిగిందని వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ఎదుట బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో అన్ని కులసంఘాలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే లో మున్నూరు కాపులతో పాటుగా అన్ని బీసీ కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, కావాలని సర్వేలో బీసీల జనాభ తగ్గించారని తెలిపారు. ప్రభుత్వ సర్వేలో బీసీ జనాభ 51 శాతం ఉందని, ఈ ప్రభుత్వ సర్వేలో 46 శాతం చూపించారని, గతంలో కంటే ప్రస్తుతం 5 శాతం బీసీలను తగ్గించి చూపడం చాల అన్యాయం అని కొండ దేవయ్య అన్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వే, ప్రభుత్వాన్ని పాలించే వర్గాలకు అనుకూలంగా సర్వే జరిగిందని,ఈ సర్వేలో ఒసీల జనాభా గతంలో కంటే సుమారు 10 శాతం పెరిగిందని,బీసీ జనాభ గతంలో కంటే 5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉందని కొండ దేవయ్య అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని,బీసీలకు విద్య,ఉద్యోగాలలో జనాభ ప్రాతిపదికపై రిజర్వేషన్లు చట్టబద్దంగా కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.అలాగే ప్రస్తుతం ఈనెల 16 నుండి 28 వరకు చేపట్టనున్న సమగ్ర కుటుంబ కులసర్వే శాస్త్రీయంగా జరుగాలని,డోర్ లాక్ వలన ఇతర కారణాల వలన మిస్ అయిన కుటుంబాలతో పాటుగా, వలస వారిని,రోడ్డు ప్రక్కన గుడిసెలలో నివాసం ఉంటున్నవారిని,సంచార జాతులవారిని సర్వేలో నమోదు చేయాలని, రీసర్వే గడువు నెల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరసన కార్యక్రమములో పాల్గొన్న వివిధ బీసీ సంఘాల నేతలుతూపుకారీ సత్తయ్య బీసీ సంఘం అధ్యక్షులు మారం కుమార్ మాజీ కౌన్సిలర్ కొండ కనుకైయ్య, సీహెచ్ రామస్వామి గౌడ్, కూర గాయల మల్లేశం,కుంభం రవి, చేను హెలపతి, ఉయ్యాల భూమయ్య గౌడ్,కంశాని శ్రీధర్,చవాన్ అర్జున్,బొగ శ్రీధర్, ఎట్టం సాయి కృష్ణ,మిద్దె వినీత్ గౌడ్,ఎదుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్రీడనైపుణ్యం తీసేందుకే పోటీలు

### - కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి



**సూర్య. ఇల్లంతకుంట**

విద్యార్థుల్లోని క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకే టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహణ అని రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ బాల బాలికల క్రిడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ వుండి వుంటే భవిష్యత్తు లో ఉపాధికి బాటలు వేస్తాయన్నారు.మండల స్థాయి లో గెలిచి, జిల్లా స్థాయిలో క్రీడలు ఆడేందుకు సెలక్షన్స్ లో రాష్ట్ర స్థాయిలో రాణించి గ్రామ, పాఠశాల, గురువుల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. జిల్లా స్థాయిలో క్రీడల్లో పాల్గొనేందుకు విచ్చేసిన విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ను అర్కటీ మల్లేశం, కేశవేణి శ్రీనివాస్, అన్నాడి సంపత్ రెడ్డి, ఈ తరం యూత్ కమిటీ సభ్యుల దాతల సహాయ సహకారాలతో ఈతరం యువజన సంఘం భోజనాలు వసతిని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెకరేట్రి సింగరపు తిరుపతి, జాయింట్ సెక్రటరీ సిహెచ్.సంపత్ రావు, అసోసియేషన్ కోశాధికారి దేవత ప్రభాకర్,పేట టి ఎస్ జిల్లా అధ్యక్షులు బి.అనిల్ గౌడ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొడ్డు నారాయణ, ఇల్లంతకుంట మండల సెక్రటరీ మామిడి శ్రీను, సానం బాబు, ఈతరం యూత్ అధ్యక్షులు గోవికారి నరేష్, సెకరేట్రీ ఏంద్ర చింటు, యూత్ సభ్యులు శ్రీనివాస్, వేణు,శ్రీనివాస్, లతో పాటు వివిధ మండలాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేసిన ముగ్గురిపై కేసు నమోదు

### - వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్



**సూర్య వేములవాడ**

సోషల్ మీడియాలో ప్రభుత్వ అధికారులను, ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా తప్పుడు వార్తలు పోస్టులు చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌కి తాత్కాలిక అవసరాల నిమిత్తం పరిమిషన్ ఇవ్వడం జరిగిందని, ఇట్టి విషయంలో ట్రాక్టర్లలో ఇసుకలోడు చేసే విషయంలో లేబర్ లకు, ట్రాక్టర్ యజమానులకు కూలీ డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగి ఇసుక తీయకుండానే ట్రాక్టర్లు తిరిగి వెళ్లడం జరిగిందనే సంఘటనని వీడియో తీసి కొందరు ఎలాంటి విషయాలను ధ్రువీకరించుకోకుండా, యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, సోషల్ మీడియాలో వాట్సాప్‌లో వీడియోలు షేర్ చేసి తప్పుడు వార్తలు పోస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం ఎమ్మార్వో దృష్టికి రాగా, అట్టి వ్యక్తులపై చటారీత్యా చర్య తీసుకోగలరని వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గాలిపెల్లిలో ఉచిత మెగా నరాల వైద్య శిబిరానికి విశేష స్పందన

**- కన్న ఊరి ప్రజలకు సేవచేసే బాగ్యం లభించింది**

**- శ్రీధన్వి ఆసుపత్రి వైద్యులు తాటికొండ అనీల్ కుమార్**



**సూర్య.ఇల్లంతకుంట**

గాలిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీధన్వి న్యూరో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి చైతన్య పురి కరీంనగర్ డాక్టర్ అనిల్ కుమార్ తాటికొండ గాలి పెల్లి గ్రామ వాస్తవ్యుల అధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా నరాల వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఉచిత మెగా వైద్య శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరు పేదలకు ఉచితంగా బిపి, కొలస్ట్రాల్, షుగర్ (బయోతేసిమెట్రి నరాల పరీక్ష) ఫ్రీ కనసల్ట్ ఫీజు, పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తలనొప్పి,వెన్ను పూస, నడుమునొప్పి, తిమ్మిర్లు,అరికాళ్ళ మంటలుతో పాటు వ్యాధిని బట్టి చికిత్సలు చేసి ఉచిత మందులు ఇవ్వడం జరిగిందని డాక్టర్ అనీల్ కుమార్ తాటి కొండ ఏండి న్యూరో ఫిజిష్యన్ తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది 12 మంది, గాలిపెల్లి గ్రామ ఆర్ ఎం పి డాక్టర్ దుర్గాప్రసాద్, పలువురు విశ్రాంత వైద్యులు వున్నారు.ఈ సందర్భంగా వైద్యులు తాటికొండ అనీల్ కుమార్ మాట్లాడుతూ కన్న ఊరి ప్రజలకు వైద్య సేవలను అందించడం గొప్ప భాగ్యం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గాలిపల్లి మాజీ ఎంపీ టీసీ సింగిరెడ్డి శ్యామలాదేవి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మాధవ రెడ్డి, పులుగారి చంద్రారెడ్డి,అనందరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లుగారి వాణి దేవేం దర్ రెడ్డి, జిల్లా,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు బట్టు పద్మ-శ్రీనివాస్,ఎంద్ర ప్రమోద నారాయణ, హరిహర భజన భక్తులు సింగిరెడ్డి రమణారెడ్డి,కుంభం సూర్య నారాయణ పాల్గొన్నారు. ఈ శిభిరంలో దాదాపు 800మందికి చికిత్స, మందులను ఉచితంగా పంపిణి చేశారు.

## మజీద్ కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ సమీ



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మజీద్ కమిటీ ఎన్నికలు ఆదివారం రోజున ఉత్కంఠ భరితంగా సాగాయి నేటి ఉదయం నుంచి మజీద్ కమిటీ సంఘ కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉత్కంఠ భరితంగా సాగింది. సిరిసిల్ల పట్టణ పోలీస్ శాఖ గట్టి బందోబస్తీ మధ్య ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలుచున్నారు.సాయంత్రం ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు.ఇందులో ఎండి ముస్తఫా కు 329 ఓట్లు పోలు కాగా సయ్యద్ సమీకి 349 ఓట్లు పోలయ్యాయి.20 ఓట్ల మెజార్టీతో సయ్యద్ సమీ విజయం సాధించారు. ఎన్నికల్లో సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ సమీ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ఎం.కె ముంతాజ్ ఉద్దీన్ విజయపత్రాన్ని అందించారు.వీరి పదవి కాలం రెండు సంవత్సరాలు కొనసాగనుంది.

## శ్రీ భక్తాంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభ స్థాపన



**సూర్య బోయినపల్లి**

మండలంలోని వరద వెల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభ స్థాపన తేదీ 16 ఆదివారం నుండి 17 సోమవారం వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ రెండు రోజులు భజన, అన్నదానము కార్యక్రమము నిర్వహించబడును అన్నారు. భక్తులు, ప్రజలు కార్యక్రమం విజయవంతం చేయగలరని దేవాలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు కోరారు.

## సిరిసిల్ల ముదిరాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులుగా వంకాయల కార్తీక్,సహాయ కార్యదర్శిగా రాగుల నరేష్,పండుగ రాజు ఎన్నికయ్యారు.సిరిసిల్ల ముదిరాజ్ సంఘం ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి ఇందులో అధ్యక్ష పదవి,సహాయ కార్యదర్శి పదవులకు మాత్రమే పోటీ జరగగా మిగతా పదవులు ఏకగ్రీవం అయ్యాయి.ఇందులో అధ్యక్షులుగా కీసరి నాగరాజుకు 53 ఓట్లు రాగా, వంకాయల కార్తీక్‌కు 109 ఓట్లతో విజయం సాధించారు.సహాయ కార్యదర్శి పదవులకు నలుగురు పోటీపడగా రాగుల నరేష్,పండుగ రాజులు ఇద్దరు విజయం సాధించారు.సహాయ కార్యదర్శిగా పోటీ చేసిన కీసరి రామకృష్ణకు 60,పండుగ రాజుకు 62, పోచవేని రాజంకు 48,రాగుల నరేష్ 105 ఓట్లు పోలయ్యాయి.వారికి ఎన్నికల అధికారి కంకణాల భద్రాచలం గెలుపొందిన పత్రాలను అందించారు.

## ఆటో బోల్తా... ఇద్దరు వ్యక్తులకు గాయాలు..



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రహదారిలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆటోను వెనక నుంచి ట్రాక్టర్ ఓవర్టేక్ చేసే తరుణంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చిన్నారుల హరిత చిరు కానుక

**- కెసిఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు**



**సూర్య గంభీరావుపేట**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని( ఫిబ్రవరి 17)న ముందస్తుగా మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారున ఆదివారం రోడ్డు పక్కన చిన్నారులు మొక్కలు నాటి హరిత చిరు కానుకను కేసీఆర్‌కు అందించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్కిరెడ్డీ కమలాకర్ రెడ్డి, యూత్ నాయకుడు ఇరిగి సందీప్, చిన్నారులు ఉన్నారు.

# ప్రభుత్వ సర్వేకు మరో అవకాశం

## - సర్వేలో పాల్గొనని వారు పూర్తి చేసుకోండి - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వివిధ కారణాలవల్ల పాల్గొనని వారికోసం తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు 12 రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుందని తెలిపారు. ఈ సర్వేలో మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఇంటి కి తాళం వేసి ఉండడం, వివిధ కారణాలవల్ల వివరాలు ఇవ్వని వాళ్లు మాత్రమే ఈ సర్వేను వినియోగించుకోవాలని తెలిపారు. సర్వే కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111 ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుందని తెలిపారు .



ఇప్పటి వరకు సర్వేలో నమోదు కాని కుటుంబం తరపున కుటుంబ పెద్ద లేదా కుటుం బంలోని ఒకరు మాత్రమే కాల్ సెంటర్‌కు కాల్ చేసి వారి వివరాలు ఇవ్వాలని కోరారు . ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్, అడ్రస్‌తో పాటుగా పోస్టల్ పిన్ కోడ్ నెంబర్‌ను తెలియజేయాలని సూచించారు. ఆ వివరాల ద్వారా డేటా బేస్ తో సరిచూసుకొని సదరు కుటుంబం సర్వేలో పాల్గొనలేదని నిర్ధా రించుకొని కాల్ సెంటర్ సిబ్బంది స్థానిక ఎన్యూమరేటర్లకు సమాచారం ఇస్తారు. ఎన్యు మరేటర్లు కాల్ సెంటర్ వివరాల ద్వారా ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి సర్వే వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. ఇంతకుముందు సర్వేలో పాల్గొనని వారు నేరుగా ప్రజా పాలన సేవ కేంద్రాల్లోనూ సంప్రదించవచ్చని, పట్టణ ప్రాంతా ల్లో అయితే మున్సిపల్ కార్యాలయాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎంపీడీవో కార్యాలయాలలో ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. అక్కడి సిబ్బంది వివరాలను సేకరించి సర్వేలో నమోదు చేస్తారని తెలిపారు. ఆన్లైన్లో నుండి సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకుని వివరాలు నింపి ఆ ఫారాన్ని నేరుగా ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇవ్వవచ్చని తెలిపారు. https://seeepcsurvey.cgg.gov.in లాగిన్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకో వచ్చని తెలిపారు. పై మూడు పద్ధతుల ద్వారా ఇదివరకు వివిధ కారణాలవల్ల సర్వేలో నమోదు కాని వారు రీ సర్వేలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమాని హఠాన్మరణం



**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల సాయి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్స్ నిర్వాహకుడు మచ్చ రవి (54) గుండె పోటుతో మృతి చెందారు. నిన్న సాయంత్రం గుండెపోటు రాగా, అతని కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆది వారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఫ్లెక్సీ అసోసియేషన్ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌కు చెందిన రవి చాలాకాలం నుండి ఫ్లెక్సీ ప్రింటర్స్ ను నిర్వహిస్తు ఇక్కడ స్థిరపడ్డారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల రాజకీయ నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు.

**- సృజనాత్మక ఆలోచనలు**

సృజనాత్మకంగా ఆలోచించే మచ్చ రవి ఆర్ట్ రంగ ప్రపంచంలో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకు న్నారు. తాను నడుపుతున్న ఫ్లెక్సీ రంగంలోనే కాకా పాపులర్ సాంగ్ బండెక్కి వచ్చేతా..పా పై



ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం గత కొద్దిరోజుల క్రితం పట్టణంలో 1000 మందితో నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రవి మచ్చ యూట్యూబ్ ఛానెల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, నృత్య ప్రదర్శనలో మహిళలు, యువతులు, పెద్ద సంఖ్యలో చిన్నారులు మొత్తం వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు.

**- రవి మృతి తీరనిలోటు**

జగిత్యాల పట్టణానికి చెందిన సాయి డిజిటల్ క్రీయేటర్, చిత్రకారుడు మచ్చ రవి మృతి కళారంగానికి తీరనిలోటు అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. సృజనాత్మక చిత్రకారుడు ఎందరినో డిజిటల్, యూట్యూబ్ రంగములో ఎందరినో తీర్చిదిద్దిన మంచి మనిషి అని పేర్కొ న్నారు. రవి మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, చిత్ర దర్శకులు రాజ్ నరేంద్ర, రచయిత అల్లే మధు, మహిపాల్, మల్లికుతేజ, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, అక్కినపెల్లి సతీష్, ఎలుగందుల రవి, ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు. సంతాపం ప్రకటించారు.

**- రవి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ**

రవి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. దుర్గా థియేటర్ సమీపంలోని అపార్ట్మెంట్‌లో గల రవి నివాసంలో ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి కుటుం బ సభ్యులను ఓదార్చారు. కాగా రవి అంత్యక్రియ లు సోమవారం నిర్వహించనున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి బూత్ స్థాయి సమావేశం

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోకోరుట్ల నియోజకవర్గం గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జ్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ప్రబారి బోగ శ్రావణి, ఈ కార్య క్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జ్ అయ్యన్న భూమన్న గారు, కోరుట్ల నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ ధోనికెల నవీన్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచరి విజయ్, జిల్లా మరియు మండల పదాధికారులు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావ్

**సూర్య కోరుట్ల రూరల్**



సంగెమ్ గ్రామంలోని లక్కీ శ్రీ గార్డెన్స్‌లో యామపూర్‌కి చెందిన ఎలాల నారాయణ రెడ్డి కుమారుడి రాజశేఖర్ రెడ్డి వివాహనికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు,తో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు విగ్నేష్, ఇప్పపల్లి గణేష్,మిట్టపెల్లి మహేష్,బద్దం ఎల్లారెడ్డి,మొగిలి రాజేందర్,మెట్ పల్లి ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా వాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్లో నేడు సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**సూర్య కోరుట్ల టౌన్**



నిషేధిత ప్లాస్టిక్ వాడితే చట్ట పరంగా చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో చికెన్, మటన్ షాపులు, పలు కిరాణా షాపులు, బేకారి స్వీట్, పలు దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 15,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, దుకాణదారులందరు ట్రేడ్ లైసెన్స్ తీసు కోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణలా వద్దనే తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలన్నారు. లేనిచో %వాఔవీ%-2019 చట్టప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగ దీష్ మరియు జవాన్లు చిట్టాల గంగరాజాం, చిట్టాల రమేష్,లంక రాజేష్ చిట్టాల రాజకుమార్ పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపియగలరని మండల అధ్యక్షులు బాయి లింగ రెడ్డి అన్నారు. పట్టభద్రులను కలిసి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని పట్టభద్రుల ఇంటికి వెళ్లి కోరడం జరిగింది. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొముర య్యని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియగలరని కోరారు. ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, నాయకులు పుస్తెమ్ రాజారెడ్డి, నరేందర్, సతీష్, మహీందర్ పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మీ సేవ లోనే చెల్లించాలి

**- మున్సిపల్ కమిషనర్ చిరంజీవి**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని దుకాణదారులు జగిత్యాల మున్సి పల్ కి చెల్లించవలసిన ట్రేడ్ లైసెన్స్ సంబంధించిన ఫీజులు కేవలం మీ సేవ ద్వారానే దరఖాస్తు సమర్పించి కేవలం మీ సేవ/ఆన్లైన్ ద్వారానే రుసుము చెల్లించి దరఖాస్తులు మున్సిపల్ ఆఫీస్ లొ సమర్పించవలె నని కమిషనర్ చిరంజీవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు ఫోన్ నెం.6300805117, ఇతర ఫోన్ నెంబర్స్ ద్వార మున్సి పల్ కమిషనర్ సిబ్బంది పేరుతో సంబంధిత దుకాణము పేరు యజమాని పేరు తెలియజేస్తు దుకాణ యజమానులకు నేరుగా ఫోన్ చేసి ఫోన్ పే, జి పే ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించమని మోసం చేస్తున్నారు అన్నారు. కావు న పట్టణ ప్రజలు ఇట్టి విషయములో జాగ్రత్త వహించి ట్రేడ్ లైసెన్స్ సంబ ంధించి నటువంటి ఫీజు కేవలం మీసేవ/ ఆన్లైన్ ద్వారా చెల్లించాలన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేశాం

**- మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పొడిగించడం పట్ల సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, పాలకవర్గం, సిబ్బంది సహకారంతో సంఘాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘం పాలకవర్గం గడువు మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా స్థానిక సంఘ కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో కూడా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సంఘ వ్యాపారాన్ని ద్విగ్విజయంగా సాగిస్తూ సభ్యులు, రైతుల అవసరాలను తీర్చడం జరిగిందని తెలిపారు. తమకు ఇచ్చిన ఐదేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఈ ప్రజా ప్రభుత్వం మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పెంచి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని, సహకార సంఘం ద్వారా మరిన్ని సేవలను విస్తరించి రైతులకు చేరువ చేస్తామని ఆయన తెలిపారు. తాము 2020లో అధికారంలోకి వచ్చే నాటికి సంఘం యందు 2984 మంది సభ్యుల రూ.80,54,658 వాటాదనం ఉండగా, ప్రస్తుతం అట్టి సంఖ్య 3540 మందికి చేరిందని సభ్యుల వాటాదనం రూ.1,27,67,902 చేరిందని ఆయన తెలిపారు.



రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ఉండేందుకు గానూ రైతులకు ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా సంఘ సభ్యుల వ్యవసాయ పెట్టుబడుల అవసరాలను తీర్చేందుకు సకాలంలో సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేసి వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. అలాగే రైతులకు ప్రభుత్వం ద్వారా రూ.2లక్షల రుణమాఫీ దశల వారిగా మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. సంఘ పరిధిలోని నాగారం శివారు, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ప్రక్కనే 3ఎకరాల 20గుంటల భూమిని కొనుగోలు చేయడం ద్వారా అట్టి భూమి విలువ ప్రస్తుతం రెట్టింపు అయిందని అన్నారు. అంతేగాకుండా వెంకటాపూర్ గ్రామంలో కూడా సభ్యుల సౌకర్యార్థం గోదాం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారాలతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేసి సంఘ సేవలను సభ్యులకు మరింత చేరవ చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా సంఘం యందు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు, నాగారం శివారులో కొనుగోలు చేసిన భూమిలో రైస్ మిల్లుకు తగు అనుమతులు రాగానే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే సంఘ పై అంతస్తులో రైతుల కోసం విశ్రాంతి భవన నిర్మాణానికి కూడా సంఘా పాలకవర్గం తీర్మానించడం జరిగిందని తెలిపారు. మా సహకార సంఘ పాలకవర్గ పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిజిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఈ సందర్భంగా మా సంఘ పాలకవర్గం, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇన్ని రోజుల సంఘం అబివృద్ధికి సహకరించిన సభ్యులు, రైతులు, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృత్షతలు తెలిపారు.

# 30 ఏళ్ల తర్వాత ఐటిఐ విద్యార్థుల అపూర్వకలయిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

30 ఏళ్ల తర్వాత ఐటిఐ విద్యార్థుల అపూర్వ కలయిక బసంత్ నగర్ బుగ్గ గుట్టలో ఆదివారం జరిగింది. పెద్దపల్లి పట్టణంలో సింధూర ఐటిఐ కి చెందిన 1995-97వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గెట్టు గేదర్ కార్యక్రమం నిర్వహించారు. తమ అనుభూతులను పంచుకున్నారు. ఈ అపూర్వ కలయికలో తమ కష్టసుఖలను పంచుకున్నారు. గోదావరి ఖని విద్యుత్ ఏ.ఈ గా పదోన్నతి పొందిన జమీల్‌ను అప్పటి ఇన్స్ట్రక్టర్స్ మిత్రులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ సిరిసిల్ల రమేష్, మిట్టపల్లి మల్లన్న, పీవీరావు, బత్తుల శ్రీనివాస్, జోషఫ్,సల్వాజి శ్యామ్ రావు, పూసల శంకర్, గుండ.వరప్రసాద్, చిలుక.ఎల్లన్న, మిత్రులు పాల్గొన్నారు.

**- పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



కమాన్ పూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1998-99లో విద్యను అభ్యసించిన అలనాటి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. ముందుగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తమ పూర్వపు క్లాస్ గదుల్లో కూర్చుని మళ్లీ పాత గురువులే గురువుగా మారి పాఠాలను చెప్పడం జరిగింది. మళ్లీ అ లనాటి విద్యార్థులు నేడు విద్యార్థులుగా మారి పాఠాలను విన్నారు. అనంతరం పెద్దపల్లి - మంథని లక్ష్మీ గార్డెన్‌లో ఉపాధ్యాయులైన గడియారం ప్రవీణ్ కుమార్, కోల నారాయణ, మొహమ్మద్ అబ్దుల్ కదీర్ జాఫ్రి, బలంగుల హనుమాన్లులను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. సుమారు 50 వేల రూపాయల విలువ గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలలో స్వీపర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన కళావతికి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆటపాటలతో మాట ముచ్చట్లతో అలరించారు. కాగా తమ ఆధ్వర్యంలో పాఠశాలకు మరింత చేయూతనిస్తామని అభివృద్ధికి సహకరిస్తామని అలనాటి విద్యార్థులు పేర్కొన్నారు. అలనాడు వారితో విద్యను అభ్యసించి అకాల మరణం పొందిన తోటి విద్యార్థులు. స్వర్గస్తులైన ఉపాధ్యాయుల మృతికి సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో వివిధ పట్టణాల్లో నివాసం ఉంటున్న వారు ఒకే చోట కలిసి ఆనందాలు పంచుకున్నారు.

## సింగరేణి లో పరిపాలన డైరెక్టర్ ఎవరికీ దక్కేను?

**- భారీగా ఆగిపోయిన ఫైళ్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కీలకమైన డైరెక్టర్(పా) పోస్టు ఎవరికీ దక్కేనా అని ప్రశ్నార్థకంగా మారింది. గతంలో డైరెక్టర్(పా) ఇంచార్జిగా పనిచేసిన డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. గత 17 రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ మధ్యకాలంలో నూతన డైరెక్టర్లుగా ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి)లు ఎంపి కయ్యారు. ఈ క్రమంలో వీరిద్దరిలో ఎవరికి ఒక్కరికో అదనపు భాద్యతలు అప్పగించే అవకాశం ఉంది. డైరెక్టర్(పా) లేకపోవడంతో చాలా ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ తక్షణమే స్పందించి ఎవరికైనా అదనపు భాద్యతలు బాద్యతలు అప్పగించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## బాబా గాడ్గే జయంతిని అధికారికంగా నిర్వహించాలని మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

బాబా గాడ్గే జయంతిని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర హొం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్‌కి ఉమ్మడి రాష్ట్రాల రజక బృందం నాయకులు వినతిపత్రం అందజేశారు.



మహారాష్ట్ర గడ్డపై జన్మించిన రజక బిడ్డ సంత బాబా గాడ్గే 100 సంవత్సరాల క్రితమే స్వచ్ఛభారత్ చేసి చూపించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి సన్నిహితుడుగా ఉన్నటువంటి రజకబిడ్డ సంత్ బాబా ఘాట్కే జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రి, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం నాయకులు దుబ్బాక రమేష్, పెండ్యాల మహేష్, నాగేల్లి సాంబయ్య, బండి రంజిత్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**



బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని గాంధీ నగర్ లో సింగరేణి ఫారెస్ట్ డీజీఎం కర్ణ ఆహ్వానం మేరకు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సద్గురు సంత్ శ్రీసేవాలాల్ చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని, తన జీవిత చరిత్రను అందరూ చదివే విధంగా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా కటిక బీదస్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. రామగుండం నియోజకవర్గ ప్రజల బాగోగులు, అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదని, తాను చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని రాజ్ ఠాకూర్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి

**- డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఆదివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సందర్శించారు. నూతనంగా డైరెక్టర్ (ఆపరేషన్స్)గా ఎల్.వి.సూర్యనారాయణ పదవి భాధ్యతలను స్వీకరించి ఎ.ఎల్.పి గనిని సందర్శించిన సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించి బోల్టర్ మైనింగ్,లాంగ్ వాల్ పనులపై చర్చించారు. లాంగ్ వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, డిజియం కె.జనార్దన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొబైల్ హిందీ బుక్ లైబ్రరీ ప్రారంభం

**సూర్య-గోదావరిఖని**



రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్.బి.టి)తో కలిసి అధికారిక భాష హిందీని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను బలపరుస్తూ ఇక్కడి పర్మినెంట్ టౌన్‌షిప్‌లో మొబైల్ హిందీ బుక్ లైబ్రరీని ఆదివారం హెచ్ఆర్ విభాగం ఏజీఎం బిజోయ్ కుమార్ సిక్దర్ ప్రారంభించారు. హిందీ, తెలుగు, ఇంగ్లీషులో నాణ్యమైన పుస్తకాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడంలో భాగంగా ఈ మొబైల్ లైబ్రరీని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రతి పాఠశాలకు పుస్తకాలను తీసుకువెళ్లడం జరుగుతుందని, విద్యార్థులు విభిన్న శ్రేణి సాహిత్య, విద్యా వనరులకు ప్రాప్యతను కలిగి ఉండేలా ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు.ప్రాంతీయ, ఆంగ్ల-భాషా పుస్తకాలతో పాటు హిందీని ప్రచారం చేయడం ద్వారా, ఎన్టీపీసీ యాజమాన్యం బహు భాషా అభ్యాసం, సాంస్కృతిక సుసంపన్నతను పెంపొందించడానికి తన ప్రయత్నాలను కొనసాగిస్తోందని సిక్దర్ తెలిపారు. దీని ద్వారా సామాజిక, విద్యా అభివృద్ధికి ఎన్టీపీసీ యొక్క విస్తృత నిబద్ధతకు అనుగుణంగా ఉంటుందని, జ్ఞానం సమాజంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు సంఘాల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా వ్యాపారవేత్త నరేందర్ రెడ్డిని ఓడించాలి

## - గ్రాడ్యుయేట్ నిరుద్యోగ జేపీసీ

**సూర్య, హుజురాబాద్**

త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆస్తుల సంరక్షణ కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న విద్యా వ్యాపారవేత్త ఆల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డిని ఓడించాలని గ్రాడ్యుయేట్ నిరుద్యోగ జేపీసీ నాయకులు మహమ్మద్ మురాద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా చేసుకుని కోట్లాది రూపాయలు కూడా బెట్టుకున్న నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని గ్రాడ్యుయేట్ విద్యార్థి నిరుద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యను వ్యాపారమయం చేసి అనేక విద్యాసంస్థలను స్థాపించి ఆ సంస్థలను కాపాడుకునేందుకే



ఎమ్మెల్సీ బరిలో నిలిచాడని ఆరోపించారు. ఆయన విద్యాసంస్థల్లో చదివిన ఏ ఒక్క విద్యార్థి కూడా కనీసం ఫీజులో 100 రూపాయల కూడా రాయితీ కల్పించలేదని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడి చేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సేవ చేస్తున్నానని, సేవ కోసం వస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయన సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ కూడా ఎత్తని నరేందర్ రెడ్డి పట్టభద్ర ఎమ్మెల్సీగా ఎన్నికై నిరుద్యోగుల పట్ల ఏ రకంగా పోరాటం చేస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగుల పట్ల తనకి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నిరుద్యోగ భృతి ఇప్పించి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉండాలని కోరారు. ఒక వ్యాపారికి నిరుద్యోగ సమస్యలు ఏం తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేపీసీ నాయకులు రేవంత్, రాణా ప్రతాప్, అంజన్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట లో మరణించిన వారికి నివాళులు

**సూర్య జగిత్యాల**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో డిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారికి జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆదివారం నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ శనివారం రాత్రి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రైళ్లను పట్టుకోవడానికి ప్రయాణికులు పెద్ద ఎత్తున రావడంతో తొక్కిసలాట జరిగింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, సింగం గంగాధర్, బాశెట్టి ప్రభాకర్, వేముల పోచమళ్లూ, గదసు భుమన్న, వేముల దేవారాజం,బండారి మల్లికార్జున్, కొత్తకొండ బలన్న , విఠల్, సిరిపురం గంగారాం తదితరులు పాల్గొన్నారు



### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

మండలంలోని రాజారం గ్రామా నికి చెందిన మాజీ ఎంపీపీ ఎడిపల్లి అశోక్ తల్లి ఎడిపల్లి సత్యమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ వెల్మ లక్ష్మారెడ్డి మ్యా క లక్ష్మణ శనిగారపు తిరుపతి రమణ శ్రీనివాస్ తదితరులుఉన్నారు



### హమ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఆర్ అండ్ బి రోడ్ల పరిశీలన. -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య గంభీరావుపేట**

హమ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంబీ,రావుపేట మండలం నర్మాల నుంచి కోళ్ల మద్ది, గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు నమోదు చేసుకునేందుకు తిరిగి అవకాశం

**- మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్**

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు నమోదు చేసుకుని వారికి ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించినట్లు మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేలో తమ పేర్లను నమోదు చేసుకోని వారు, తాళాలు వేసిన ఇళ్లలోని వారు, ఆసక్తి లేని కారణాల వలన సర్వేలో పాల్గొనని వారు, పూర్తి వివరాలతో తేదీ 16.2.2025 నుంచి28.02.25 తేదీ వరకు మరల నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్వేలో నమోదు కాని కుటుంబాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ కార్యాలయం ప్రజాపాలన సేవ కేంద్రంలో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



### నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నేతల ప్రచారం

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్, ఆదిలా బాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధ్యా న్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, దూస కైలాస పతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎండీ రజాక్, కొట్టె చందు, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగరాజు, కళ్యాణపు శ్రీని వాస్, గుండేటి విజయ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు పొందితే అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తాం..

**-సెస్ ఏ ఈ, రుషిక**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ పరిది ట్రాన్స్ఫార్మర్ కు 100 కేవీ కంటే ఎక్కువ లోడు ఉన్నందున నూతన వ్యవసాయ కనెక్షన్ సాంక్షన్ కు రైతులు డబ్బులు చెల్లించి అనుమతులు పొందినట్లయితే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని సెస్ ఏ ఈ రుషిక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం 100 కేవీ ఏ గాను 125 హెచ్ పి లోడు పడడం తో తరుచూ కాలిపోతుందని ఏఈ తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ పరిధిలో సాంక్షన్ లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న రైతులు డబ్బులు చెల్లించి అనుమతులు పొందినట్లయితే సెస్ నిబంధనల మేరకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

### మున్నూరు కాపు వర్తక సంఘం డైరీ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన డైరీని కమిటీ సభ్యులు డైరికి సహకరించన వారితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన నలువాల తిరుపతి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి జంగిలి రవికుమార్, మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, బండారి రాజ్ కుమార్, వంగల రమేష్,బిజెపి పట్టణ అద్యక్షులు,కొక్కు గంగాధర్, నలవాల తిరుపతి, బైరం హరికిరణ్, పాము సత్యం, ములాసపు రాజన్న,ఎర్రం చందు, సిరిపురం రాజేశం భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, అత్తినేని రవి, కోశాధికారి తూము గంగాధర్, సహాయ కార్యదర్శిలు సమిండ్ల చిరంజీవి,బూసి రమేష్, డైరెక్టర్స్ న్యాలం రవీందర్, కొక్కు రవి తిరుపురం సాయి, తిరుపురం రాంచందర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



### ఓసి1 లో జాతీయ కార్మిక నాయకుని ముందస్తు పుట్టిన రోజు వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 ప్రాజెక్టు లో ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి 95వ జన్మదిన ముందస్తు వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ 95 ఏండ్ల వృద్యాపంలో కూడా కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పో రాడుతున్న ఏకైక ప్రపంచ కార్మిక నాయకుడు డాక్టర్ సంజీవరెడ్డి మన తెలంగాణ వ్యక్తి కావడం మన అదృష్టమని అన్నారు. కేకు కట్ చేసి ముందస్తు శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి గౌడ్, షిఫ్ట్ బాధ్యులు ఆరిఫ్, దిలీప్, తిరుమలేష్, సంజీవ్, శంకర్, యూనస్, ఆంటోని, రాజబాబు, ఆనంద్, ప్రవీణ్ రెడ్డి, సమ్మయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

### పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ గ్రామపంచాయతిలో గుంపుల కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ఫౌండేషన్ ద్వారా 25కిలోల బియ్యంను అందజేశారు. అలాగే జూలపల్లి గ్రామపంచాయతి పరిధిలోని పేదకు టుంబానికి చెందిన ఇరుగురాల దేవేంద్ర %ు% లక్ష్మణ్ ల కూతురు శ్రీలత పెళ్లి సందర్భంగా 50కిలోల బియ్యం ఫౌండేషన్ ద్వారా వారికి అంద జేయడం జరిగింది. మా ఫౌండేషన్ ద్వారా ప్రతీ పేద భాధితుడికి సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని ఈసందర్భంగా వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్ లతో పాటు కురుమిళ్ల ప్రశాంత్, కళ్ళే పల్లి నర్సింగం, ఇరుగురాళ్ళ ఓదెలు, పర్వతాలు, నర్సయ్య, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ హిందువే కాదు

- రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు
- మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు?
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఇస్తే...అందులో 10 శాతం ముస్లింలకు పోతాయి
- బీసీలను తగ్గించి మోసం చేసేందుకే కాంగ్రెస్ కులగణన పేరుతో కుట్ర చేస్తోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్ ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు. స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇయాళ కాంగ్రెస్ నేతల మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన. తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందు





వేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరం. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహం గీర్ ఖాన్ పార్శీ మతస్థుడు. పర్సియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుంది. కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదు. ముస్లిం మూలాలున్న పార్శీ మతస్తుడు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదు... కానీ మోదీ పక్కా ఇండియన్. మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఇని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారు.బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఒక వర్గానికి, మతాని కి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నరు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయి. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి. మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోంది అని అన్నారు.మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలి. అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే..ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదు. హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తాం. మమ్ముల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదు. ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తాం అని అన్నారు.

## పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడగింపు పట్ల హర్షం

సూర్య గంగాధర



వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం 6 నెలలు పొడగిస్తూ నిర్ణయం తీసుకోవడం పై గంగాధర మండలం సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను శాలువాతో సన్మానం చేశారు. పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పదవీ కాలం పొడగింపుకు కృషి చేసిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సహకార శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్, ఆకుల అంజయ్య, జరాతి జమున, సత్తయ్య, సీవో రమేష్ పాల్గొన్నారు.

## ఈనెల 18న అపర భద్రాద్రిలో టెండర్ బహిరంగ వేలం

సూర్య, ఇల్లందకుంట



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన ఆవరణలో ఫిబ్రవరి 18న ఉదయం 11 గంటలకు టెండర్ బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియ జేశారు. కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు, కొబ్బరి ముక్కలను పోగు చేసుకునే హక్కు లకు సంబంధించిన టెండర్లను దక్కించుకున్న వారు మార్చ్ 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2026 వరకు అనగా ఒక సంవత్సర కాల పరిమితి వరకు నిర్వహించుకోవచ్చని తెలిపారు. టెండర్లలో పాల్గొనదలచిన భక్తులు నిర్ణీత సమయంలో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రాగలరని కోరుచున్నారు.

నిరుపేద విద్యార్థులకు

## పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ స్కాలర్షిప్ అందజేత

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ పద్మశాలి సంఘం సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్లోని పద్మశాలి ప్రతి భగల నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేయడం జరిగిందని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం అన్నారు. ట్రస్ట్ భవన్లో ఆదివారం నిరుపేద హాస్టల్ విద్యా ర్థులకు స్కాలర్షిప్ నగదును పద్మశాలి జిల్లా అధ్యక్షుడు మెతు కు సత్యంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరా లుగా నిరుపేద పద్మశాలి విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి ఎందరినో ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత ట్రస్ట్ కు ఉందన్నారు. తల్లిదం డ్రులు కోల్పోయిన పేద విద్యార్థులకు ప్రతినెల 1000 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని, అలాగే చదువులో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి 500 చొప్పున ప్రోత్సాహకరమైన పారితోషకం అందజేస్తున్నామ న్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్లో 70 మంది విద్యార్థులకు భోజన వసతి తో పాటు అందు సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కోశాధికారి అలుస భద్రయ్య, జిల్లా నాయకులు మోర రాజేశం, వంగర ఆంజనేయులు, పాము రాజేశం ఉన్నారు.

## పాఠశాల భవన నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం

సూర్య కరీంనగర్ టౌన్




శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరీంనగరమును ఇంటర్నేషనల్ స్కూల్గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినది.అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణానికి కి.శే. కేశెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు కేశెట్టి మహేష్ 1లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్య దర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమ ణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు సహ కార్యదర్శి కొండ గంగాధర్, డాక్టర్ ఎల గందుల శ్రీనివాస్, పుల్లల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, చందా సుధాకర్, శ్రీరాం మొండయ్య డా.సత్య విద్యాసాగర్ పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## కరాటేలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

సూర్య, హుజురాబాద్



ఇటీవల సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్ తెలిపారు. కటాస్ లో వెన్నెల, గౌసియా, ఫాతిమా, జున్ను కావ్య, జి. సహస్ర, సిహెచ్ హర్షవర్ధన్, సాయి చరణ్‌లు గోల్డ్ మెడల్స్, పి. అనుశ్రీకి సిల్వర్ మెడల్‌లు సాధించారని ఆయన తెలిపారు.

## కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వేలాదిగా మొక్కలు నాటుదాం

సూర్య గంగాధర



కెసిఆర్ జన్మదినం సందర్భంగా వేలాది మొక్కలు నాటాలని బిఆర్ఎస్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. ఈ నెల 17వ తేదీన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ రూపకర్త జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదేశాలకు మేరకు మండల కేంద్రంలో స్థానిక యువతతో కలిసి వృక్షార్చన వాల్పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అజ్జు,మధు,హరికృష్ణ,శశి కిరణ్,విజయ్,లవకుమార్,రాంకీ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

సూర్య, హుజురాబాద్



ఇటీవల హన్మకొండలో జరిగిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షల లో హుజురాబాద్ పట్టణానికి చెందిన విజ్ఞాన్ నెక్స్ట్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర యాదవ్ అన్నారు. ఈ ఒలంపియాడ్‌లో ఏ. సిరి చందన, ఎస్. అక్షర రాష్ట్రస్థాయిలో ర్యాంకులు, అవార్డులను కేయూ ఉప కులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, డిప్యూటి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రశాంత్ రెడ్డిలచే అందుకున్నారని అన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేస్తున్న విజ్ఞాన్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్ డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, తిరుపతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మెన్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్‌లో ఆదివారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సి.సావిత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ జిల్లా రజక సోదరులతోపాటు సంత్ గాడ్గే బాబా జన్మదినం ఫిబ్రవరి 23వ తేదీని పురస్కరించుకొని సఫాయి కర్మచారి దివాస్గా ప్రకటించడానికి కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. దీనికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెల్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాజక సంఘం నాయకులు కొత్తకొండ రాజా, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్, అక్కర శ్రీనివాస్, రవీందర్, ఉప్పరపల్లి శ్రీనివాస్, కొన్నాల రాము, గుండారం సంపత్, ఇసపెల్లి మహేష్, శ్రీనివాస్, మడక సంపత్, చింత శ్రీనివాస్, కొల్లు రాజుగారు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులకు గ్రహణం!

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని రహదారి విస్తరణ పనులు ఏడాదిగా నత్తనడకన సాగుతున్నాయి. ఇళ్ల తొలగింపు జరగకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రభుత్వం, అధికారులు చొరవ చూపితేనే పునఃప్రారంభమయ్యే అవకాశం ఉంది. మారుమూల ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం సింగిల్ రోడ్డును రూ. 25 కోట్లతో విస్తరించింది. వంతెనలతోపాటు వీర్నపల్లి, గర్జనపల్లిలో సీసీ రహదారి విస్తరణ కోసం నిధులు చాలకపోవడంతో అదనంగా రూ. 25 కోట్లను మంజూరు చేసింది. ఈ రోడ్డు పూర్తయితే జగిత్యాల, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు రాకపోకలు సులువు అవుతుంది. జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు మండల వాసులకు సమయం కలిసి వస్తుంది. తారు రోడ్ల నిర్మాణం పూర్తయి అయిదేళ్లు పూర్తయింది. గతేడాది గర్జనపల్లిలో సీసీ రహదారి నిర్మాణం పూర్తయింది. గుత్తేదారు మండల కేంద్రంలో ఆరు సంవత్సరాల క్రితమే తారు రోడ్డు తొలగించి విస్తరించేందుకు చనులు చేపట్టారు.

**- బాధితుల ఆందోళనలు...**

రహదారికి ఇరువైపులా ఇళ్లు తొలగించాల్సి



రావడం వల్ల బాధితుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో పనులు నిలిచిపోయాయి బాధితులకు ఆర్అండ్ బీ నుంచి ఎలాంటి పరిహారం రాదు. దీంతో రెండున్నర సంవత్సరాల క్రితం రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు చేస్తామన్న గ్రామ పంచాయతీ హామీతో రోడ్డు విస్తరణకు ఒప్పుకొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఇళ్ల మంజూరు పత్రాలు బాధితులకు అందలేదు. అప్పటికే సుమారు 1.2 కిలోమీటర్ల మేర ముప్పై ఇళ్లు తొలగించి రోడ్డు విస్తరించారు. మరో నలభై ఇళ్ల తొలగింపు జరగ లేదు. ఇందిరమ్మ ఇళ్ళు చేస్తే తప్ప ఒప్పుకునేది లేదని చెబుతున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు చొరవ చూపి బాదితులకు న్యాయం చేస్తే తప్ప అడ్డంకులు తొలిగే అవకాశాలు కనిపించడం లేదు.

**ముప్పు తిప్పలు...**

అమరవీరుల స్తూపం నుంచి పెట్రోల్ బంకు వరకు నిర్మాణం నిలిచిపోగా సుమారు 1600 మీటర్ల మేర తారు రోడ్డును సంవత్సారం క్రితం తెలగిం చారు. పక్కనే ఉన్న కాలువలు పూర్తిగా ధ్వంసమ య్యాయి. దీంతో ఆ ముడుగంతా రోడ్డుపైకి చేరి గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతు న్నారు. మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాలను తొల గించిన దాఖలాలు లేవు. రోడ్డుపై మట్టి పూర్తిగా తొలగించకపోవడంతో దుమ్ము రేగుతోంది.కేంద్రంలో నూతనంగా నిర్మిం చిన ప్రధాన రహదారిపై మూలమలుపు వద్ద సీసీ రోడ్డు మధ్య పెద్ద గుంత నిర్ల క్ష్యంగా వదిలేశారు. ప్రతిరోజు మారుమూల గ్రామాలకు ప్రయాణించే వాహనదా రులు రాత్రిపూట అదుపు తప్పి గుంతలో పడితే ప్రాణాలకే



ప్రమాదం ఏర్పడు తుందని వాపోతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతే గాని పట్టించు కోరా.. అని వాహనదారులు అధికారులపై మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతను పూడ్చే చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**మారుమూల ప్రాంతంపై నిర్లక్ష్యం...**



మా హయాంలో ప్రభు త్వాన్ని ఒప్పించి మండల కేంద్రంలో రహదారి విస్తర ణకు నిధులు తెచ్చాం. బాధి తులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో 80 ఇళ్లను రోడ్డుకు ఇరువైపులా నష్టపోతున్న వారికి అందించేలా చర్యలు తీసుకొన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రొసీడింగ్స్ రద్దు అయ్యాయి. ప్రస్తుతం బాధితులకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. దీంతో రోడ్డు నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. మారుమూల గిరిజన ప్రాంత అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తుంది. రోడ్డుపైనే మురుగు పారుతూ చాలా అధ్వానంగా తయా రైంది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలి.

**టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి**

# అత్యాధునిక హంగులతో

# కరీంనగర్‌లో సన్ రైజ్ హాస్పిటల్స్ ఏర్పాటు

**- కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉత్తర తెలంగాణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సన్ రైజ్ హాస్పిటల్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతోంది. అద్వితీయ వైద్య సేవలకు కేరాఫ్ గా నిలిచే ఈ హాస్పిటల్ ఆరోగ్య సేవల పరంగా కొత్త ఒరవడి సృష్టించడంలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించే ఒదుకు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదర్శనగర్ బోర్డు ఎదురుగా మంచిర్యాల రోడ్డు లో ఉత్తమే వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా అధునిక వైద్య పరిణాలతో



అత్యవసర సేవలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల కూడిన సన్ రైజ్ హాస్పిటల్ ని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. కరీంనగర్ పట్టణంలో 150 పడకలతో అత్యాధునిక హంగులతో సీనియర్ వైద్య నిపుణులు ఏర్పాటు చేయడం జరిగిందని సన్ రైజ్ హస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ సురేష్ , డాక్టర్ ప్రవీణ్ సింగ్, కొండపాక కిరణ్, వెంకట్ రెడ్డి, దామోదర్, కృష్ణ చైతన్య ,వంశీధర్, రాము, శ్రవణ్, భువనేశ్వర్ రావు, చీటి కార్తీక్ తెలిపారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

**- సిరిసిల్లలోని భరోసా సెంటర్ వార్షికోత్సవంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బాధిత మహిళలకు భరోసా, రక్షణ కల్పించడ ంలో భరోసా సెంటర్ కీలకంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ఆదివారం సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనిలో భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరం అవుతున్న సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఎస్పి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామ న్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలం గాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి,ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయ న్నారు.హింస,లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరోసారి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు, బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధి తులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి తెలుసుకుంటూ బాధితులకు భరోసా కల్పిస్తున్న సెంటర్ సిబ్బందిని ఎస్పి అభినందిం చారు.ఈ



కార్యక్రమంలో సి.ఐ లు కృష్ణ, వెంకటే శ్వర్లు, శ్రీనివాస్, ఏ.ఓ పద్మ, డిసిర్బీ ఎస్.ఐ జ్యోతి, ఎస్.ఐ లు అశోక్,పృథ్వీందర్ గౌడ్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప, లీగల్ సపోర్ట్ అది కారి అనంత, సపోర్ట్ అధికారి స్వభావతి, వెన్నెల, రిసెప్షనిస్ట్ మల్లీశ్వరి, ఏఎన్ఎం పవణిత ఉన్నారు.



## రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జామునే భక్తులు ధర్మగుండంలో పుణ్య స్నానాలచరించి, స్వామి వారికి ప్రీతి కరమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 35,315 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు.

## మానవత్వం చాటుకున్న కరీంనగర్ పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఒకటవ ఠాణా పరిధిలో మతిస్థిమితం లేక రోడ్డుపై తిరుగుతున్న ఓ వ్యక్తికి సపర్యలు చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు ఒకటవ పట్టణ పోలీసులు. ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో సిబ్బంది మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు తీశారు. అతన్ని శుభ్రం చేసి, స్నానం చేయిం చి భోజన వసతిని సమకూర్చారు. నూతన దుస్తులు అందించారు. అతని పేరు శ్రీనివాస్ వయస్సు 42 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అతని కుడి కాలుకు దెబ్బ తగిలి ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మానసిక స్థితి సరిగా లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వ్యక్తినకి సపర్యలు చేసిన ఎస్ఐ రాజన్న, సిబ్బందిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అజీమ్, కానిస్టేబుళ్లు కుమార్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**.సూర్య బోయినపల్లి..**



జగ్గారావు పల్లి గ్రామ శివారులో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామ శివారులో గల రైస్ మిల్ వద్ద వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడని సమాచారం తో సంఘటన స్థలానికి చేరుకొని కొండవెని గంగాధర్ (21)తండ్రి రాములు అనే వ్యక్తి దగ్గర 64 గ్రాముల గంజాయి పట్టుపడగా గంగాధర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## హజ్ యాత్రలో విధిగా నియమాలను, పద్ధతులను పాటించాలి

**- హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రషాది**

**సూర్య కరీంనగర్**

హజ్ యాత్ర 2025 సంవత్సరానికి వెళ్లేవారు హజ్ యాత్రలో భాగంగా కనీస నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని మాస్టర్ హజ్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది సందేశం ఇచ్చారు. నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో లబ్బయిక్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మొదటి శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది హాజరై హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తిస్థాయి నియమాలను, పద్ధతులను కూలంకషంగా వివరించారు. ల బైక్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సొసైటీల ద్వారా పొందే అటువంటి సేవలు, విమానయానం, ఇమ్మిగేషన్, వసతులు, సౌకర్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది..ముఫ్తి యునుస్ ఖాస్మి, హాఫిజ్ వసిముద్దీన్, మౌలాన హైదర్ అసాధి, హాఫీజ్ లయిఖ్ రహమాన్, లబ్బా యిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హఖ్, ఉపాధ్యక్షుడు హాఫిజ్ ముదస్సిర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి హాఫిజ్ రిజ్వాన్, సభ్యులు అబ్దుల్ కరీం జాహిద్, హాఫిజ్ లోఖ్ మాన్, హాఫిజ్ వసీం సాధఖ్, హాఫిజ్ ఫర్హాన్, మహమ్మద్ హాఫిజ్ తో పాటు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన సుమారు 200మంది హజ్ యాత్రికులు పాల్గొన్నారు.



